


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం 27 మార్చి 2025







# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల స్వీకరణ...

## -యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం

### - రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ప్రారంభం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ప్రారంభం పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్ బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారు లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద జిల్లాలో ఎస్సీ ,ఎస్టి, బిసి, మైనారిటీ ఈ బీసీ/ ఈడబ్ల్యుసి యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత మండలాలు మరియు మున్సిపాలిటీలలోని సంక్షేమ వర్గాల జనాభా మేరకు యూనిట్లు మంజూరు చేయబడుతుందన్నారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత




వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు

మిగతా 4లో

# రేపు జోగిపేటకు మంత్రి దామోదర రాక

అందోల్ మేజర్ న్యూస్ : ఈనెల 28 వ తేదీన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇఫ్తార్ విందుకు హాజరవుతున్నట్లు ఉప తాసిల్దార్ మధుకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ స్థానిక శ్రీరామ గార్డెన్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..!

### : జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్



మిగతా 5లో

# నలుగురికి బెర్త్ క్లియర్ - మరి రాములమ్మకు?



మిగతా 8లో

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారిని విధుల నుండి తొలగింపు

### - ఇద్దరు వైద్యులకు షోకాజు నోటీసులు





◆ మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.

మిగతా 4లో

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పర్యవేక్షణ

### - 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి
### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పరిధిలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారుడి ప్లాట్ ను పర్యవేక్షించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నగేష్, డిఆర్డిఓ పిడి



శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎ ఐ సి సి తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొల్చారం మేజర్ న్యూస్: ఎ ఐ సి సి తెలంగాణ ఇన్చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతూ తీసుకుపోవాలని,కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న స్కీములన్ని ప్రజలకుఅందజేయాలని ఏ ఐ సి సి తెలంగాణ ఇన్చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లోఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని నూటికి నూరు శాతం గెలిపించాలని రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ కితెలపడం జరిగింది. . ముఖ్యంగా మెదక్ జిల్లాలో ఎవరైతే 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకుసరైన గుర్తింపు దక్కేలా చూడాలని ఆంజనేయులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు డిసిసి అధ్యక్షులుపాల్గొనడం జరిగింది. వీరితోపాటు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యే ల్లుగారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలందినప్పుడే సామాజిక సమానత్వం : ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం



సిద్దిపేటమేజర్ న్యూస్ సిద్దిపేట : ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రాంగణంలో జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సులో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు విద్య ద్వారానే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని య- ువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పెంచేలా ఉన్నత విద్యలో సమూల మార్పులు రాబోతున్నాయని, వీటిని సామాజికంగా వెనుకబడిన వర్గాలు అందుకున్నప్పుడే ప్రయోజనం ఉంటుందని సూచించారు.ప్రధాన వక్త కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ తోట జ్యోతిరాణి మాట్లాడుతూ ప్రపంచీకరణ,కార్పొరేటీకరణ నేపథ్యంలో సామాజిక అంతరాలు మరింతగా పెరుగుతున్నాయని వాటిని అధిగమించేందుకు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర ఎస్సీ,ఎస్టి కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య మాట్లాడుతూ సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్న అట్టడుగు వర్గాల సమస్యల మీద చర్చ జరగడానికి ఈ సదస్సు ఉపయోగ పడుతుందని అర్థవంత మైన సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్ళడానికి ప్రయత్నం చేస్తానని వివరించారు.ఈ కార్యక్రమంలో దరువు ఎల్లన్న ఉద్యమ పాటలతో విద్యార్థిని విద్యార్థులను అలరించారు ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేశారు.సదస్సుకు వివిధ రాష్ట్రాలనుండి 60 పరిశోధన పత్రాలు వచ్చాయని సదస్సు కన్వీనర్ డా శ్రద్ధనందం తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.కె.దివ్య పాల్గొని మాట్లాడారు.సదస్సుకు వచ్చిన అతిథులకు కాళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత కృతజ్ఞతలు తెలియజేశారు. సదస్సులో డా.అనురాధతో పాటు అధ్యాపకులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# నాసిరకంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు



రాయపోల్ మేజర్ న్యూస్ : నాసిరకంగా, ఇష్టారీతిగా సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని రాంసాగర్ మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయ-పోల్ మండలం రాంసాగర్ గ్రామంలో 1వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ క్రిందా రూ.10 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులలో ఇసుక వాడకుండా మొత్తం డస్ట్ వాడుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఏఈకి తెలియజేసినప్పటికీ కూడా అతడు పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంబంధం లేదని, బిఆర్ఎస్ నాయకులె రోడ్డు నిర్మాణ పనులు చూసుకుంటారని మాట్లాడుతున్నారన్నారు. రోడ్డు నిర్మించిన రెండు రోజులకే పగుళ్లు ఏర్పడుతున్నాయని, రోడ్డు వేసిన మూడు రోజులకు కూడా క్యూరింగ్ చేయడం లేదని ఆరోపించారు. స్థానిక నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి స్థానికులకు కాకుండా బయట వారికి కాంట్రాక్టు ఇచ్చి నాసిరకంగా నిర్మాణ పనులు చేపిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు కింది భాగం మట్టిని తొలగించకుండా పైనే సిసి రోడ్డు పోయడం ద్వారా రోడ్డు ఎత్తు పెరిగి ఇండ్లకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ విషయాన్ని పై అధికారులతో పాటు ఇన్చార్జి మంత్రి కొండ సురేఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సురేష్, రామకృష్ణ, కొండారి స్వామి, ఎండి.అన్వర్, రాజు, నర్సింలు, నవీన్, కొండారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవాల నిర్వహణ సమావేశం

### ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి,తూప్రాన్ ఆలయ కమిటీ సభ్యులు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణ శివారులో పురాతన రామాలయ వార్షిక ఉత్సవాలు నిర్మించినందుకు బుధవారం సమావేశం నిర్వహించారు, శ్రీరామనవమి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు అలాగే కుల సంఘాలలో కూర్చొని శ్రీరాముని ఉత్సవాల గురించి నిర్వహించారు వచ్చేనెల 4 నుంచి 13 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో తెలిపారు, ఆలయ పూజారి ఆత్రేయ శర్మ చదివి కుల పెద్దలకు ఆలయ కమిటీ సభ్యులకు వినిపించారు 6 న శ్రీరామనవమి కళ్యాణం, 13న రథోత్సవం, చక్రస్నానం కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించాలని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుల సంఘాల ఆధ్వర్యంలో పెద్దల సమక్షంలో మరియు కుల సంఘాల పెద్దలకు చదివి వినిపించారు, అలాగే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి కళ్యాణం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంగం నిర్వహిస్తున్నట్లు కొవ్వూరి శ్రీనివాస్ గుప్తా ,తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ గుప్తా, అనిల్ కుమార్ శ్రీనివాస్ చారి, ఆలయ కమిటీ సభ్యులు కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## సిద్ధరాముల కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండలం పరిధిలోని ఝాన్సీ లింగాపూర్ గ్రామానికి చెందిన వడ్డే సిద్ధరాములు 50 సం.లు అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మెదక్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డితిరుపతిరెడ్డి 5000 రూపాయలు సిద్ధ రాములు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అదే గ్రామానికి చెందిన రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు దిద్దిరాజు పంబాల శ్రీనివాస్. శాలిపేట సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు.

## వారాంతపు కూరగాయల సంత వేలం




మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారాంతపు కూరగాయల సంత పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఎస్ రామ్మోహన్ హాజరయ్యారు. ఈ వేలం పాటలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈవేళ పాటలో గ్రామానికి చెందిన కొమురవెల్లి కనకయ్య 38,500 రూపాయలకు వేలంపాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ అంగడి జరిగే రోజు కూరగాయలు విక్రయ దారులకు ప్రజలకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఎం వీరరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదల పాలిటి వరం




కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని చిన్నగన్పూర్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయించిన శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే నర్సాపూర్ ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు చిన్నగన్పూర్ గ్రామానికి చెందిన బాణావత్ మంజుల 11,500 మరియు నుహసవాద్ బుజ్జి 33500 పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఏడుపాయల మాజీ డైరెక్టర్ బాగా రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ రాజా గౌడ్ సొసైటీ డైరెక్టర్ మల్లేశం టిఆర్ఎస్ నాయకులు సందీప్ విట్టల్ రెడ్డి వీరారెడ్డి పాల్గొనడం జరిగింది.

# విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే ప్రతిభ పోటీలు



మద్దూరు/మేజర్ న్యూస్: విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే ప్రతిభ పోటీలు నిర్వహిస్తున్నామని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వి శ్రీకాంత్ అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మద్దూరు మండలంలోని రేబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు దోపిడీ అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. నేటి విద్యార్థుల్లో దేశంపై ప్రేమ దోపిడీ అన్యాయాలపై ప్రశ్నించే తత్వం కొరవడుతుందని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే మహనీయుల జీవిత చరిత్రల పై ప్రతిభ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశ యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లాంటి స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని పోరాటాలు నిర్వహించాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి స్థానం శ్రీవల్లి, ద్వితీయ స్థానం సాగరిక, ఉపన్యాస పోటీల్లో మొదటి స్థానం మేఘన,ద్వితీయ స్థానం మంగ లు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం డిటిఎఫ్ జిల్లా బాధ్యులు బాకీ చంద్రబాను, పి డి ఎస్ యు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం, శిరీష, సంపత్ కుమార్, చంద్రారెడ్డి, రవి, కవిత, ఉమర్, ప్రశాంత్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మేధస్సుకు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి - హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : నైపుణ్యత విలీన ఆటలు మానసికోల్లాసాన్ని కలిగించడంతోపాటు మేధస్సు ను పదను పెడతాయని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రధాన జడ్జి సుజయ్ పాల్ అన్నారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ లో నిర్వహించిన చదరంగం (చెస్) నా కౌట్ పోటీల్లో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందిన సదాశివపేట పట్టణానికి చెందిన కిష్టపురం రామరాజు ని ఆయన అభినందించి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జడ్జ్ సుజయ్ పాల్ మాట్లాడుతూ యువత మొబైల్ ఫోన్లు చేత పట్టుకొని అందులోని ఆటల్లో తల దూర్చి విలువైన సమయాన్ని వృధా చేయడమే కాకుండా మెదడుపై అతి ప్రభావం చూపే విధంగా నడుచుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విధంగా యువత మొబైల్ మత్తులో పడి విలువైన భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేసుకుంటున్నారని ఆయన అన్నారు. శారీరక దృఢత్వాన్ని పెంచే ఆటలు, దీంతోపాటు మేదస్సు ను పెంచే ఆటలను ప్రస్తుత పరిస్థితుల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. చదరంగం ఆట మేదస్సును పదింతలు పెంచడంతోపాటు ఏకాగ్ర



త పై పట్టు సాధించే ఆట అని ఆయన అన్నారు. ఈ ఆటలను ప్రోత్సహించిన ఉస్మానియా యూనివర్సిటీ, యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**- ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు - కెసిఆర్ సర్వ మతస్తులకు అండగా నిలిచారు - అల్లా ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలి ముస్లింలను పట్టించుకోని సీఎం : దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: మత సమరయస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకొని మంగళవారం రాత్రి దుబ్బాకలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో సర్వ మతస్తులకు అండగా నిలిచారని రంజాన్ పండుగను రాష్ట్ర పండుగ గా గుర్తించడం జరిగిందన్నారు. ఏటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ఇవ్వడంతో పాటు తోపా ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల్లో బోలెడు మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి నేడు ముస్లిం సోదరులను పట్టించుకోవడం లేదన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస విరమింపజేశారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు. తాజా మాజీ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూడవెల్లి ఆలయ ప్రాంగణంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన..!

**- రామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు - ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య**



దుబ్బాక మేజర్ సూర్య న్యూస్: నియోజక వర్గ పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కూడవెల్లి దక్షిణకాశి గా ప్రసిద్ధిగాంచిన రామలింగేశ్వర స్వామి వారి పుణ్య క్షేత్రం లో బుధవారం స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించే లా అభివృద్ధికి తోడ్పడుతామని ఆలయ పాలకవర్గం అర్చకులు కోరిన పలు అభివృద్ధి పనులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పి ఎస్ సి హెచ్ చైర్మన్ షేర్ల కైలాస్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి నాయకులు జన్నారెడ్డి భూంపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్ ప్రజాప్రతినిధులు నాయకులు ఆలయ అర్చకులు సాకేత్ శర్మ దుబ్బాక నీలకంఠ సంఘం అధ్యక్షులు బోడ శ్రీహరి కాల్వ శ్రీనివాస్ ధర్మేందర్ అంబికా రాజు ఆలేటి చంద్రమౌళి కాల్వ సత్యం తోపాటు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పలువురు ఉన్నారు.

## గ్రామ పంచయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం

**: ప్రత్యేక అధికారి ఉపతాసిల్దార్ మర్రి ప్రదీప్**




కొండాపూర్ మేజర్ న్యూస్: మల్లేపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఉప తాసిల్దార్. గ్రామ ప్రత్యేక అధికారి మర్రి ప్రదీప్ ప్రారంభించారు. ఎండలు తీవ్రమైతున్న సందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేశారు. చలి వేంద్రం ద్వారా మల్లేపల్లి గ్రామ ప్రజలు కాకుండా రోడ్డు వెంట వెళ్లే ఇతర గ్రామాల ప్రజలకు ఉపయోగం పడుతుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి పద్మావతి పాండురంగం. గ్రామ కార్యదర్శి కటకం శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సహాయం




దుబ్బాక సూర్యమేజర్ న్యూస్:ఇటీవల దుబ్బాక మండల గ్రామానికి చెందిన మ్యాదరి చిన్న నర్సింలు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబానికి బుధవారం సొంటి తిరుపతి గౌడ్ 25 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మ్యాదరి నర్సింలు కరికే రాములు మైసయ్య నీరటి బాబు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దు అని అన్నాం.

## మహిళ రైతులకు రాయితీ వ్యవసాయ పరికరాలు

**: మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**



రామాయంపేట మేజర్ న్యూస్: మహిళా రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను ప్రభుత్వం మంజూరు చేసిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అ న్నా ర ు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రైతులకు 50 శాతం ఇతర రైతులకు 40 శాతం రాయితీ పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు.మహిళా రైతులు మాత్రమే వీటికోసం తమ పట్టా పాసుబుక్,కు బ్యాంక్ ఖాతా,ఆధార్ కార్డు, నకల్ దరఖాస్తు ఫారం తో అందజేయాలన్నారు.మండల నికి మూడు బ్యాటరీ స్ప్రెయర్లు, మూడు పవర్ (పెట్రోల్) స్ప్రేయర్, రోటవేటర్, ఒక కల్టివేటర్, బ్రష్ కట్టర్, మంజూరు చేయడం జరిగిందని ఈనెల 29 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# దేశానికి ప్రాతినిధ్యం వహించనున్న మట్టిలో మాణిక్యం

◆ క్రీడాకారిణి నీ అభినందించిన స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ◆ హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు ◆ మారుమూల గ్రామం నుండి ఎంపిక కావడం హర్షణీయం ◆ క్రీడాకారిణి కి వెల్లువెత్తుతున్న ప్రశంసలు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని అక్బర్ పేట/ భూంపల్లి మండల పరిధిలోని జంగపల్లి గ్రామానికి చెందిన పోసానిపల్లి సౌమ్య అనే క్రీడాకారిణి 4 వ మహిళల బేస్ బాల్ ఆసియా కప్ క్వాలిఫైయర్ లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికైనట్లు గ్రామ మాజీ సర్పంచ్ కంచం యాదగిరి బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. థాయ్లాండ్లోని బ్యాంకాక్లో జరిగే మహిళల బేస్బాల్ పోటీల్లో పాల్గోనున్నట్లు చెప్పారు. మారు మూల గ్రామం నుండి మట్టిలో మాణిక్యంలా అత్యంత ప్రతిభావంతులైన బేస్బాల్ క్రీడాకారిణి దేశం నుండి ప్రాతినిధ్యం వహించడం హర్షణీయమన్నారు. క్రీడల్లో పాల్గొనడానికి సహాయ సహకారాల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నీ కలువగా ఆయన సానుకూలంగా స్పందించి విమాన ఛార్జీలు,వీసా ఫీజు,శిక్షణ శిబిరం ఫీజు,అధికారిక యూనిఫారాలు,ప్లేయింగ్ కిట్లకు గాను ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. క్రీడా కారిణిని ఎమ్మెల్యే అభినందించినట్లు తెలిపారు.గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, గ్రామ పెద్దలు సిద్దారెడ్డి బిక్షపతిలు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల స్వీకరణ

✦ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం
✦ రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ప్రారంభం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**(మొదటి పేజి తరువాయి) వయస్సు:** వ్యవసాయేతర పథకాలకు 01.07.2025 నాటికి 21-55 సంవత్సరముల మధ్య వయస్సు, వ్యవసాయ మరియు వ్యవసాయ ఆధారిత పథకాలకు 21-60 సంవత్సరముల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు.ఆదాయ పరిమితి: గురించి వివరిస్తూ గ్రామీణ ప్రాంతాల వారికి సంవత్సర ఆదాయం రూ.1,50,000/- వరకు ఉండాలన్నారు. పట్టణ మరియు మున్సిపాలిటీ / నగర పంచాయతీ పరిధి వారికి సంవత్సర ఆదాయం రూ.2,00,000/- వరకు ఉండాలని అదేవిధంగా. రేషన్ కార్డ్ లేకుంటే మీసేవ కేంద్రం ద్వారా జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం జత చేయవలెను తెలిపారు.

అవసరమైన పత్రములు: గురించి వివరిస్తూ1. ఆధార్ కార్డ్,2. రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం.

కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ ఆవిర్భావం తరువాత జారీ చేసినవి). డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాలు)

పట్టాదార్ పాస్ పుస్తకం (వ్యవసాయ పథకాలు). సదరం సర్టిఫికేట్ (దివ్యాంగులు). పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు8. Vulnerable Groups సర్టిఫికెట్ (మండల స్థాయి కమిటీ ధృవీకరణ) ఉండాలన్నారు.రాయితీ వివం-ములు గురించి కలెక్టర్ మాట్లాడుతూస్వయం ఉపాధి పథకం యూనిట్ విలువ-50,000/-వరకు 100 శాతం సబ్సిడీ,.50,0001/- .1,00,000/- 90% సబ్సిడీ,.1,00,001/- .2,00,000/- వరకు 80 శాతం సబ్సిడీ,.2,00,00 .4,00,000/-వరకు 30% సబ్సిడీ/- వనరబుల్ గ్రూప్స్ అప్ టు ఒక లక్ష వరకు 90%,10% ఈ, ఎం, ఎఫ్ ఉంటుందన్నారు, మైనర్ ఇరిగేషన్ వాటికి 100% సబ్సిడీ ఉందన్నారు.ఇతర నిబంధనలు: గురించి కలెక్టర్ వివరిస్తూ ఐదు సంవత్సరాల కాల వ్యవధిలో ఒక్క కుటుంబం నుండి ఒక్కరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరుకు అర్హులు. అని అన్నారు. మొత్తం యూనిట్లలో 25% మహిళలకు కేటాయించబడును. అని తెలిపారు. ఒంటరి, వితంతు మహిళకు ప్రాధాన్యం వస్తున్నట్లు పేర్కొన్నారు,దివ్యాంగులకు 5% రిజర్వేషన్లు ఉంటాయన్నారు.తెలంగాణ ఉద్యమం, SC వర్గీకరణ పోరాటంలో పాల్గొన్న అమరుల కుటుంబాల వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు.



స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్ లైన్ దరఖాస్తు చివరి తేది,మండల స్థాయి కమిటీలు అర్హుల ఎంపికలు పూర్తి చేయుటజిల్లా స్థాయి కమిటీ లబ్ధిదారుల జాబితాల పరిశీలన మరియు మంజూరీ రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయుట ఉంటాయన్నారు.ఆన్లైన్ దరఖాస్తులు చివరి తేదీ

05 -04-2025 ఉందని, మండల స్థాయి కమిటీ అర్హుల ఎంపికలు, ఏప్రిల్ 6 నుండి, మే 20 వరకు ఉంటాయన్నారు, జిల్లా స్థాయి కమిటీ లబ్ధిదారుల జాబితా పరిశీలన మరియు మంజూరు మే నెల 21 నుండి మే-31 మే వరకు ఉంటాయన్నారు, రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల మంజూరు పత్రాలు జూన్-02, 2025 నుండి 9 జూన్ 2025 వరకు ఉంటుందన్నారుదరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్ లైన్ అప్లికేషన్ పూర్తయిన తదుపరి, అట్టి అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకొని గ్రామీణ ప్రాంత దరఖాస్తుదారులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయములో. సమర్పించాలన్నారు లేదా పట్టణ ప్రాంత దరఖాస్తుదారులు అయితే సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయములో సమర్పించగలరని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్ ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి ఇతర శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక 14వ వార్డులో రంజాన్ తోఫా పంపిణీ



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: రంజాన్ పర్వదిన మాసాన్ని పురస్కరించుకొని దుబ్బాక మున్సిపల్లోని 14వ వార్డులో ఉన్న ముస్లిం కుటుంబాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ 14వ వార్డు ఇంచార్జ్ తునికి సురేష్ రంజాన్ తోఫా ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు నాయకులు కడవేరు గోపి లింగన్నపేట శ్రీకాంత్ సాయి స్వామి రాచమల్లు శివ తోపాటు ముస్లిం సోదరులు నాయకులు పాల్గొన్నారు.

## వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మున్సిపల్ పట్టణానికి చెందిన అలాగే వివిధ మండలాలోని గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలకు బుధవారం హాజరై నూతన జంటలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచులు వెంకటేశం, సిద్ధు, సురేష్, నాయకులు మాన్నన్, ప్రసాద్ బంధుమిత్రులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారిని విధుల నుండి తొలగింపు

## - ఇద్దరు వైద్యులకు షోకాజు నోటీసులు

✦ మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఒకరిని విధుల నుండి తొలగిస్తూ, మరో ఇద్దరు వైద్యాధికారులకు షోకాస్ నోటీసులుఅందించాలని, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , జిల్లా వైద్యధికారిణి ని ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లాలో మాతా శిశు మరణాలు, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష నిర్వహించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అజ్మనాజ్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను ప్రైవేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నట్లు విచారణలో తేలడంతో డాక్టర్ అజ్మనాజ్ ను విధులను తొలగించాలని డిఎం అండ్ హెచ్ ఓ గాయత్రి దేవి కి ఆదేశించారు. దౌల్తాబాద్ ,మల్చల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇద్దరు డాక్టర్లకు షోకాజు నోటీసులు అందజేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023 -24 సంవత్సరం పోల్చితే 2024-25 సంవత్సరంలో మాతా శిశు మరణాలు 50% తగ్గినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే లో రిస్కు కేసులు ఏరియా ఆసుపత్రిలో వైద్యం అందించేలా చూడాలన్నారు. హై రిస్కు కేసులో రెఫర్ చేస్తున్నప్పుడు డాక్టర్లు సమన్వయంతో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు క్రమం తప్పకుండా గర్భిణులను పరిశీలించి వారికి సూచనలు సలహాలు, పౌష్టికాహారం, మందులు వాడేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా చూడడంతో పాటు మందులు వాడేలా పౌష్టికాహారం తీసుకునేలా చూస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయి అన్నారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి గాయత్రి దేవి, జిజిహెచ్ సూపర్డెంట్ అనిల్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులను వేదిస్తున్న డిపో ఇంచార్జ్ : ఆవేదన వ్యక్తం చేస్తున్న కార్మికులు

### ఉన్నతాధికారులు స్పందించాలి




దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక డిపోలో పని చేసే ఆర్టీసీ కార్మికులను డిపో ఇంచార్జ్ కనక లక్ష్మి వేదిస్తున్నారని డిపోలో పనిచేసే ఆర్టీసీ కార్మికులు ఆరోపిస్తున్నట్లు వినిపి స్తున్నాయి. జూనియర్లను ఓడిగా తీసుకుంటూ తన ప్రలోభాల గురించి సీనియర్లకు అన్యాయం చేస్తుందని కార్మికులు వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నిస్తే కార్మికులను బదిలి చేపిస్తానని మెమోలు ఇష్యు చేస్తామని భయభ్రంతులకు గురి చేస్తుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ డిపోకి ఇంచార్జ్ ఉన్న ఏ అధికారి తమ పట్ల ఇలాంటి వైఖరి అవలంభించలేదని కార్మికులు వారి మదిలోనే మదనపడుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు దుబ్బాక డిపో కార్మికుల సమస్యలను పరిష్కరించి ఇంచార్జ్ పై చర్యలు తీసుకోవాలని విన్నపాలు చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా దుబ్బాక డిపో పరిధిలోని మొత్తం 8 ప్రయివేట్ బస్సులు, 30 ప్రభుత్వ వాహనాలు కాగా 20 ప్రయివేట్ డ్రైవర్లు, 160 మంది ప్రభుత్వ ఉద్యోగులు పని చేస్తున్నారని కార్మికులు అంటున్నారు. దీనిపై ఆర్ ఎం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ : సహాయ వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి డివిజన్ లో 2024-2025 సంవత్స రానికి గానూ ఫార్మ్ మేకనైజేషన్ లో భాగంగా మహిళా రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలకు 50% సబ్సిడీపై అందజేయడానికి దరఖాస్తుల స్వీకరిస్తునట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి బుధవారం ఒక ప్రకటనలో జెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా రైతులకు

చేతి పంపులు, తైవాన్ పంపులు, పోలి వేటర్లు, కల్టివేటర్లు, గట్టు చేసే యంత్రాలు, డిస్క్ హెరో, పవర్ టిల్లర్, కేజ్ వీల్, పవర్ విడర్, పవర్ స్త్రేయర్స్ అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. ఇవి కౌడిపల్లి మండలానికి - 10, చిలప్చెడ్ మండలానికి -10 , కుల్చారం -11 , వెల్దుర్తి -11 , మాసాయిపేట మండలానికి -7 చొప్పున అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఇందుకుగాను మహిళా రైతులు వారి పట్టాపాస్ బుక్, బ్యాంక్ ఖాతా, ఆధార్ జిరాక్స్ అప్లికేషన్ ఫారంతో పాటు అందజేయాల్సి ఉంటుందని ఇందుకు సంబంధించిన వివరాల కోసం రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## 6 కోట్ల రూపాయలతో సబ్ స్టేషన్ నిర్మాణం

రామచంద్రపురం మేజర్ న్యూస్: రామచంద్రపురం డివిజన్ లో విద్యుత్ ఉత్పత్తి సమస్య తీవ్రంగా మారింది అని తెలిసి తెలంగాణ ప్రభుత్వం ద్వారా సుమారు 6.00 కోట్ల నిధులతో సబ్ స్టేషన్ నిర్మించడానికి నిధులు మంజూరు అయిన సందర్భంగా నూతన సబ్ స్టేషన్ నిర్మాణం నిమిత్తం రామచంద్రపురం డివిజన్లో ఉన్న మయూరి నగర్ కాలనీ తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో స్థల కేటాయిస్తూ ఈరోజు రెవిన్యూ డిపార్ట్మెంట్ తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డి,ఆర్ఐ శ్రీకాంత్ ,స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ ఆధ్వర్యంలో టీజీ ఎస్పిడీసిఎల్ ఏడీ నాగరాజు స్థలం కేటాయిస్తూ పంచనామా పత్రాలను అందచెయ్యడం జరిగింది.వారితో బిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి,సర్వేయర్ రమాపతి,ఏఈ రాజేష్ తదితరులు.



## ఘనంగా మల్లన్న పట్నాలు : అంబురాన్ని అంటిన సంబురాలు



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి పరిధిలోగల శ్రీ మల్లికార్జున స్వామి మల్లన్న గుట్ట రేణుకా మాత పట్నాలు ఘనంగా నిర్వహించి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇట్టి మహత్తరమైన కార్యక్రమాన్ని పెద్ద గుండవెల్లి అప్పనపల్లి తిమ్మాపూర్ పద్మనాంపల్లి హాసన్ మీరాపూర్ దుంపలపల్లి తదితర గ్రామాల నుండి ప్రజలు భక్తులు తండోపదండాలుగా విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మల్లికార్జున స్వామి ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ 100 సంవత్సరాలకు పైబడి సాక్షాత్ పాండవులు నిర్మించినటువంటి ఈ మల్లన్న గుట్టను పునర్ నిర్మించి పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతామని ఈ ఆలయ నిర్మాణానికి పరిరక్షణకు అభివృద్ధికి ప్రజాప్రతినిధులు దాతలు ముందుకు వచ్చి మల్లికార్జున స్వామి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు. హిందువులు జాగ్రత్తమై హైందవ శక్తిని చాటాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## డాన్ బాస్కో స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు నవోదయ కు ఎంపిక

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని డాన్ బాస్కో పాఠశాలలో నవోదయకు ఇద్దరు విద్యార్థులు శ్రీశంత్, శశింధర్ ఉత్తీర్ణతలైనారు ఈ కార్యక్రమంలో మండల ఎం.ఈ.ఓ .వెంకటేశం గారిని శాలువాతో సన్మానించి ఉత్తీనులైన విద్యార్థులకు ఎం.ఈ.ఓ.చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో డాన్ బాస్కో స్కూల్ కరస్పాండెంట్ దీపా స్టీఫెన్, అనిల్ సార్, జిమ్మి, మరియు డాన్ బాస్కో స్కూల్ పేరెంట్స్ కమిటీ ప్రసిడెంట్ ఫణి కుమార్, వైస్ ప్రెసిడెంట్ జ్యోతి. మరియు స్కూల్ ఉపాధ్యాయులు తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వరి పంట పొలాలను సందర్శించిన మెదక్ ఆర్టీవో రమాదేవి



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం గ్రామానికి చెందిన రైతు నర్సింలు వరి పొలాలను మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత వలన భూగర్భ జలమట్టం పడిపోవడం వల్ల ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని రైతుకు వివరించారు. ఇటువంటి పరిస్థితులలో అధైర్య పడకుండా ఉన్న నీటిని వృధా చేయకుండా నీటి యాజమాన్య పద్ధతుల ద్వారాపంటను కాపాడుకోవాలని సూచించారు.అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఫ్ చెక్కు అందజేత



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మూసాపేట్ గ్రామానికి చెందిన విజయ గారి ఆసుపత్రి వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 30,000 రూపాయల చెక్కును నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యాదుల, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్లు నరసింహులు సెట్, గోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, సారా అశోక్, సాయిలు, చింటూ నరేష్, తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు చిరంజీవి తల్లి ఆసుపత్రి వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజురైన 11,000 రూపాయల చెక్కును బాధితుడికి మంగళవారం అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి, వారికి శాలువా కప్పి సన్మానించిన చిరంజీవి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు గ్రామ మాజీ సర్పంచ్ పరమేష్, నాయకులు చింటూ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీ లో 98.50లక్ష ల తో రామాలయం దగ్గర స్టార్మ్ వాటర్ డ్రెయిన్ మరియు సాయిబాబా ఆలయం విధి లో సి.సి రోడ్ల పనులకు ప్రారంభోత్సవం : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ,కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్: భారతి నగర్ డివిజన్ పరిధిలోని MIG కాలనీ లో రూ. 98 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 98 లక్షల 50 వేల రూపాయల తో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని ఎమ్మెల్యే గారు అన్నారు.సి.సి రోడ్లు,మరియు వరద నీటి కాల్వ నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కార్పొరేటర్ చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తూప్రాన్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈవో :జిల్లా విద్యాధికారి రాధాకిషన్




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం తనిఖీ నిర్వహించారు, పాఠశాలలో ప్రారంభమైన ఎఫ్ ఎల్ ఎన్ ఏఐ కృత్రిమ మేధ ల్యాబ్ ను సందర్శించి ఉన్నటువంటి విద్యార్థులను తెలుగు గణితం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులను ఏఐ ద్వారా అభ్యసించిన కనీస సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు, తెలుగు పదాలను వాక్యాలను విద్యార్థులచే చదివించారు, గణితంలో చతుర్విధ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు కూడికలు, తీసివేతలు, గుణకారాలను విద్యార్థులచే చెపించారు , విద్యార్థులు ఇచ్చిన సమాదానాలకు డీఈవో సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత తరగతి గదిలోకి వెళ్లి ఉపాధ్యాయులు చెప్పే బోధనను పరిశీలించారు, విద్యార్థులచే చదివించడం రాయించడం చేశారు విద్యార్థులు వ్రాసిన వర్క్ బుక్స్ ను తీసుకొని పరిశీలించారు సిలబస్ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు, రాబోయే పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయవలసిందిగా చెప్పారు. ప్రదానోపాధ్యాయులు లక్ష్మణ్ ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ వర్క్ బుక్ పైన తగు సూచనలను సలహాలను తెలిపారు.

## ఉద్యోగ పత్రం అందజేసిన పోలిస్ కమీషనర్ అనురాధ




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 8 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీముద్దీన్, కుమారుడు సయ్యద్ సోహెల్ పాషా కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని పోలిస్ కమీషనర్ అనురాధ బుధవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవారీగా కారుణ్య నియామకాలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసే ప్రక్రియను మున్సిపాలిటీ పరిధిలో మీసేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కలెక్టర్ పరిశీలించారు




రామాయణం మేజర్ న్యూస్ : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం మీసేవ కేంద్రాల పనితీరు రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి అర్హులైన యువత తెలంగాణ ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసే ప్రక్రియ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీసేవ నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మక "రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించింది. చెప్పారు.
ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజని మీసేవ నిర్వాహకులు తదితరులు




పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన - గవ్వ వంశీధర్ రెడ్డి



కోహెడ మేజర్ న్యూస్:మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన వట్టిపల్లి రాజిరెడ్డి గత ఐదు రోజుల క్రితం మరణించగా నేడు వారి నివాసంలో వారి కుమారులు హనుమంత రెడ్డి,మాధవరెడ్డి,రామచంద్ర రెడ్డి లను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించి,మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి,నక్క పరమేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..! : జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్






దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. బుధవారం దుబ్బాక మండలం రామక్కపేట గురుకుల సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు కడుపునిండా భోజనం ఉంటేనే విద్యపై శ్రద్ధ ఉంటుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనానికి సక్రమంగా అందించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆమె తెలిపారు. విద్యార్థులకు సక్రమంగా భోజనం అందించడం లేదని మా దృష్టికి వచ్చిందని అన్నారు. వంటశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరాచారి సంక్షేమ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

## ✦ హుండీ ఆదాయం 6 లక్షల 74 వేల 73 రూపాయలు



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని తునికి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేఖర్ మరియు ఆలయ ఈఓ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ ఆద్వర్యలో నిర్వహించారు. వేములవాడ రాజరాజేశ్వరీ సేవా సమితి నుండి వచ్చిన మహిళా బృందం మరియు ఆలయ సభ్యులు కలిసి హుండీనీ లెక్కించారు. ఈ సందర్భంగా ఈఓ రంగా రావు మాట్లాడుతూ హుండీ మూడు నెలల పదమూడు రోజులకు గానూ హుండి అమ్మవారి జాతర ఉత్సవాల అనంతరం లెక్కించగా 6 లక్షల 74 వేల 73 రూపాయలు వచ్చినట్లు ఈఓ తెలియజేశారు. హుండీలో వచ్చిన ఆదాయం అమ్మవారి ఖాతాలో జమచేయడం జరుగుతుందని, ఇట్టి ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రెనోవేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సునీత, మహేందర్, శ్రీకాంత్ రెడ్డి, బిక్షపతి, రాములు, పర్వతాలు యాదవ్, ప్రభాకర్ చారి, శంకర్ గౌడ్, కృష్ణ, రాజశేఖర, నారాయణ రెడ్డి ఆలయ కమిటీ మాజీ



చైర్మన్లు సాయా గౌడ్, గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సాయిలు, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, గ్రామ పెద్దలు పూజారులు శివప్ప, విఘ్నేష్, రాజేష్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వద్దు క్లాత్ బ్యాగులు ముద్దు : మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని పరిధిలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ రఘువరన్ , జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ మన్నే భాస్కర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు ఆధ్వర్యంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వ్యాపార సముదాయాలపై తనిఖీలో భాగంగా ప్లాస్టిక్ కవర్ వాడుతున్న వ్యాపారిపై జరిమానా విధించారు, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్ వద్దు బట్ట కవరే ముద్దు అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ కవర్స్ ను నిషేధించి బట్టసంచిని వాడాలని పేర్కొన్నారు, తనిఖీలలో భాగంగా హై పై కర్రీ పాయింట్ యందు రెండు కిలోల ప్లాస్టిక్ కవర్లను పట్టుకోనీ 1000/- రూపాయల జరిమాన ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జొన్నల కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలో జొన్న పంటను మార్కెట్లోకి తీసుకువస్తున్నారు అపంటను కొనుగోలు చేయడానికి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి బుధవారం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే జొన్నలకు ప్రభుత్వం మద్దతు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు సరిగ్గా ఇవ్వక నీటి సమస్య వల్ల జొన్నలు ఎండిపోయి దిగుబడి లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి తాజా మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్ నాగలిగిద్ద మండల అధ్యక్షుడు విఠల్ రావు పాటిల్ బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు అంజా గౌడ్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాదీరాబాద్ గ్రామంలో బీరప్ప గుడికి ,సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్, బోర్ మోటర్ మంజూరు

వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని ఖాదీరాబాద్ గ్రామంలో గల బీరప్ప గుడి దగ్గర సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ,బోరు మోటర్ బిగించినారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చెరువుతో ,మాజీ సర్పంచ్ ప్రతాప్ రమేష్ జోషి ప్రయత్నంతో, ట్రాన్స్ఫార్మర్ ,బోర్ మోటార్ మంజూరు అయినవి. ట్రాన్స్ఫార్మర్ ,బోర్ మోటార్ మంజూరు చేసినందుకు, మంత్రి దామోదర రాజనర్సింహకు ,గ్రామ ప్రజలు ,కురుమ సంఘం కమిటీ సభ్యులు ,ధన్యవాదములు తెలిపినారు.



## ఎన్.పి ఆర్డీ మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా జయలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా మేరీ ఎన్నిక





పటాన్ చెరు మేజర్ న్యూస్ : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సు మార్చి 22,23 తేదీల్లో హైదరాబాద్ లో జరిగింది.15 జిల్లాల నుండి 100 మంది మహిళా వికలాంగులు హాజరు అయ్యారు.సదస్సులో రాష్ట్రంలో మహిళా వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరిగింది.మహిళా వికలాంగుల సమస్యలపై దశలవారీగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహించాలని, మహిళా వికలాంగులపై వేధింపులు, అత్యాచారాలు అరికట్టాలని, సకలాంగుల మహిళలతో సమానంగా మహిళా వికలాంగులకు అవకాశాలు కల్పించాలని, ఇందిరా మహిళా శక్తి పథకంలో 5శాతం కేటాయించాలని సదస్సు తీర్మానం చేసింది.ఈ సదస్సులో ఎన్ పి ఆర్ డి మహిళా విభాగం రాష్ట్ర కమిటీ 27మందితో ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం చిట్కూల్ గ్రామానికి చెందిన జయలక్ష్మి ని రాష్ట్ర కో కన్వీనర్ గా , రాంచంద్రపురం పట్టణం బీహెచ్ఈఎల్ కు చెందిన మేరీ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నిక అయ్యింది.

# ఆర్థిక సహాయం అందించిన

### నాయిని వెంకట్ గౌడ్(గజిని)



కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల వడ్డేరా కాలాని వాసి నిరుపేద కుటుంబానికి చెందిన ముద్దంగుల శేకులు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) గారు అంత్యక్రియలకు మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు, కొమ్ముల రాజాగౌడ్ గారు 2500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్ముల యాదగౌడ్, సాయిని సిద్దిరాములు, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, చింతకుంట ఏగొండ, నాగరాజు గౌడ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

## సీపీఐ ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

### చాడ సమక్షంలో సీపీఐలో పలువురి చేరిక

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : ప్రజా సమస్యల పరిష్కారం సిపిఐ ద్వారనే



సాధ్యమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభాపక్ష నేత చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ వంద వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా షాదీఖాన ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన సభలో చేరారు. పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలకు సిద్ధాంతాలకు ఆకర్షితులై చేర్యాల ప్రాంతానికి చెందిన చెందిన అరిగె కావ్య, గూడెపు సంతోష, చుంచు అశోక్, బాబు, మల్లేష్, రాజు, శ్రీకాంత్, ప్రసాద్ 10 మంది సిపిఐలో చేరగా వారికి చాడ వెంకటరెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తదితరులు ఉన్నారు.

## నలుగురికి బెర్త్ క్లియర్ – మరి రాములమ్మకు?

మెదక్ మేజర్ న్యూస్..తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారిన మంత్రి వర్గ విస్తరణపై ఉత్కంఠ ముగిసినట్లు కనిపిస్తోంది. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానం సుదీర్ఘంగా చర్చించిన అనంతరం నలుగురికి మంత్రివర్గంలో చోటు ఖరారైనట్లు సమాచారం. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, వాకిటి శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డిలకు మంత్రి పదవి దక్కే దిశగా అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది.అయితే, మొత్తం ఆరుగురికి మంత్రివర్గంలో చోటు కల్పించే అవకాశమున్నప్పటికీ ప్రస్తుతానికి నలుగురి పేర్లను ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మిగిలిన రెండు మంత్రి పదవుల భర్తీపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం.

**ఎస్టీ రిజర్వేషన్ – డిమాండ్ మిన్నంటు**

మంత్రివర్గంలో ఎస్టీ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ అధిష్టానాన్ని తీవ్ర ఆలోచనలో పడేసింది. ఎస్టీ లంబాడా సామాజిక వర్గానికి మంత్రి పదవి కట్టబెట్టాలనే అభిప్రాయం బలంగా ఉన్నప్పటికీ, ఒకవేళ మంత్రివర్గంలో అవకాశం కల్పించలేకపోతే డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించనున్నట్లు ఊహాగానాలు చెలరేగుతున్నాయి.

**విజయశాంతి – ఇంకా వేచి చూడాల్సిందే**

ఈ నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా నాయకురాలు, ఎమ్మెల్సీ విజయశాంతి (రాములమ్మ) పేరు ప్రాధాన్యత సాధించింది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విజయశాంతి గతంలో ఎంపీ పదవిని త్యాగం చేసి, కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. ఈ నేపథ్యంలో ఆమెకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని అధిష్టానం యోచిస్తున్నట్లు సమాచారం.కానీ, ఇప్పటి వరకు ఖరారైన నలుగురిలో విజయశాంతి పేరు లేకపోవడంతో ఆమె అనుచరులు నిరాశ చెందుతున్నారు. రాములమ్మకు మంత్రిపదవి దక్కుతుందా లేదా అన్నది ఇంకా సస్పెన్స్‌గానే ఉంది. ఉగాది పండుగకు ముందే మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించిన నేపథ్యంలో, చివరకు ఢిల్లీ నుంచి ఏ పేర్లు ప్రకటిస్తారో అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. %-% మంత్రివర్గంలో చోటు కోసం రాజధానిలో మంతనాలు మరింత వేడెక్కుతున్నాయి. మరి రాములమ్మకు మంత్రిపదవి దక్కుతుందా? అనేది త్వరలోనే స్పష్టతకు రానుంది.